# వెండితెర వీరుడు

## పాలకూర సీతాలత

వెండి తెరమీద 'నిశాంతి' పడింది. అప్పటి వరకూ గొప్ప టెన్షన్‌తో వున్న 'నిమి' లేచాడు. అతనిలో గొప్ప ఉత్సాహం కలిగింది. తన ఆరాధ్య నటుడు ఆంధ్రుల ముద్దుబిడ్డ నటరత్నం అయిన 'అమరేంద్ర' తన సహజనటనా కౌశలంతో తెర మీద నటించే దృశ్యం చూసిన నిమికి ఎక్కడలేని ఆనందం పుట్టుకొచ్చింది. బైటకువచ్చి సమోసాలు టీ తాగి వెంటనే లోపలకు వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

నిమికి అమరేంద్ర అంటే ఎక్కడలేని అభిమానమూవుంది. అతన్ని ముద్దుగా 'వెండితెర వీరుడు' అని పిల్చుకుంటాడు నిమి. ఆ వీరుడు ఏ పాటలో గంతులువేసినా, సీరియస్‌గా డైలాగులు కొట్టినా, ఎవరికీ మేడమెట్లుదిగినా ఒక ప్రత్యేక శైలిలోనే చేస్తాడని నమ్ముతాడు.

ఆయన ఈమధ్య వచ్చిన 'ఎర్రిఎంకడు' చిత్రంలో పందులు మేసేవాడి పాత్రలో మూతి నాకిర తిప్పినట్లు ఇండియాలోనే ఎవ్వరూ తిప్పలేరని వాదించాడు. ఆయన చిత్రాలలోనే ఒక ప్రత్యేకత వుంటుంటాడు, అందుకు ఉదాహరణగా 'కొంగలాగిన కొంటెవాడు... మొగుడా? రంకు మొగుడా?'

"శభాష్ సచ్చినోడు", మాఅమ్మ కన్నెపిల్ల, ఆముదాలవలస అవతారం, 'చీపురుపల్లి చిన్నోడు' 'గరిటవిడిచిన గంగమ్మ' తుమ్మొచ్చింది 'చిరిగిన శీలం-అతకని అప్పడం' అందని చీపురు-అందిన చేటు మొదలైన చిత్రాలు పేర్కొంటాడు. ఆయన నటించిన చిత్రాలు కనీసం పాతిక ఆటలు (షోలు) ఆడుతుంది.

సినిమా మొదలుకావడంతో నిమగ్నుడై చూడసాగేడు నిమి. ఆ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు వున్నారు. ఇద్దరితోనూకూడా 'నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను...' అన్నాడు హీరో ఇద్దరితోనూ కూడా రంగురంగుల దుప్పటి గుడ్డల్లాంటి బట్టలు మారుస్తూ డ్యూయెట్లుపాడేడు. ఒకామెతో 'చిగురును నేనై, కాగితం నీవై... అన్న పాట మరొకఆమెతో అప్పడాలు, వడియాలు కలిస్తేనే దప్పళం, సువ్వా. నేనూ కలిస్తే మరి చెప్పలేం' అన్న పాటా పాడేడు అర్ధమీటరు గుడ్డతో పైనా. క్రిందా మేనేజ్ చేసుకోగల్గిన వ్యాంప్‌తో క్లబ్బులో నిప్పులుతొక్కిన కోతిలా గంతులువేశాడు. చిన్నప్పుడు తప్పిపోయిన చెల్లెలే ఆవ్యాంప్ అని, తెలిశాకా కళ్ళలోంచి రక్తంకారుస్తూ (మార్పు కోసం ఆ కలర్‌సినిమాలో హీరో కళ్ళనుంచి మరి ఎర్రగానే కార్పించారు కన్నీళ్ళు) ఆమెకొక చీర కొనితెస్తాడు. చీరకట్టుకోవడం రాదని అంటుంది ఆ చెల్లి మరోసారి రక్తంకార్చి, హీరోయిన్ని పిల్చి చీరకట్టమంటాడు. మొదటి హీరోయిన్‌కి హీరో ఇంకో హీరోయిన్‌తో తిరుగుతున్నాడని తెల్సి కోపగించుకుంటుంది.

"నా మనసు లేతవంకాయలాంటిది అపార్ధాల కుంపటిలో దాన్ని కాల్చకు. ఆ రెండో హీ కి బ్లడ్ కాన్సర్. ఒకనెలలో చచ్చిపోతుంది. అది నన్ను ప్రేమించింది. నేను దాన్ని ప్రేమించకపోయినా దాని మనశ్శాంతికోసం అలా నాటకం ఆడుతున్నాను. నా నిజమైన ప్రేమ నీమీదే అది చచ్చేదాకా వుండి ఆతర్వాత మనం పెళ్ళిచేసుకుందాం" అన్నాడు హీరో.

"మిమ్మల్ని అపార్ధంచేసుకున్నాను నన్ను క్షమించండి" అంది మొ హీ

"కాదు నువ్వే నన్ను క్షమించాలి ఈ విషయం నీకు ముందే చెప్పనందుకు" అన్నాడు హీరో

"కాదు మీరే క్షమించాలి"

"కాదు నువ్వే క్షమించాలి"

"ఊహు... మీరె..."

"ఊహు... నువ్వే..."

"మీరే..."

"నువ్వే..."

"మీ..."

"ను..."

నిమి పక్కనే కూర్చున్న ప్రేక్షకుడికి ఒళ్ళు మండింది. "ఇకచాలు క్షమార్పణలు... నోరు ముయ్యండి..." అని అరిచాడు.

దాంతో తెరమీది ఇద్దరూ నోర్మూసుకున్నారు.

నిమికి కోపంవచ్చింది. 'ఆసక్తిగా చిత్రం చూస్తుంటే ఏంటిసార్ గొడవ?' అన్నాడు.

తర్వాత బ్లడ్‌కాన్సర్ హీరోయిన్ చచ్చిపోయింది. మరో హీరోయిన్ని ఎందుకు ఎత్తుకుపోయాడో కాని విలను ఎత్తుకుపోయాడు. హీరో వాడి స్థావరానికి వెళ్ళి పదిహేను మందిని ఒక్కడే చితగ్గొట్టేసి, చెరగని క్రాపుని సవరించుకుని స్టైలుగా నిలబడతాడు. అంతలో కమేడియన్ పోలీసుల్తో వస్తాడు. దుర్మార్గులు శిక్షింపబడటంతో అంతా సంతోషిస్తారు హీరో హీరోయిన్ను పెళ్ళిచేసుకుంటారు చివర్లో మళ్ళా ఒక చరణం" చిగురును నేనై, కాగితం నీవై..." పాడేకా 'శుభం' అవుతుంది.

ఆనందంతో లేచాడు 'నిమి' తప్పకుండా

**ఆ రోడ్డు కాస్త చీకటిగావుంది. పగలే పెద్దగా జనసంచారం వుండదు. ఫస్టుషో వదిలిన ఈ వేళలో అప్పుడప్పుడు ఒకళిద్దరు రావడం, పోవడం తప్ప మరెవ్వరూ తిరగటంలేదు. అమరేంద్రలాగే ఠీవిగా నడుస్తున్నాడు.**



ఈ చిత్రం పాతికఆటలు ఆడుతుందని నిర్ణయించుకున్నాడు అమరేంద్ర స్టంటుచేసే విధానానికి మెచ్చుకోకుండా వుండలేకపోయాడు. బలంగా గుండుతోవున్న ఒకడు గుద్దుగుద్దబోతుండగా మెరుపులా కూర్చుంటాడు అమరేంద్ర. ఆ గుద్దు అతని వెనకాలవున్న మరో గుండుగాడికి తగులుతుంది వాడు 'అబ్బా' అని పడిపోయేడు. హాల్లో స్టంటుచేస్తూ ఒకేసారి నల్గురు వచ్చేసరికి హైజంపు చేసి పైన బాల్కనీకి ఎగిరిపోతాడు. అలా జంపు చెయ్యడంరాని గుండాలు మెట్లన్నీఎక్కి పైకి చేరుతారు వాళ్ళని పైకి రానిచ్చి బాల్కనీనుంచి క్రిందకు దూకేస్తాడు అమరేంద్ర. అలా దూకడం రాని గూండాలు మెట్లన్నీదిగి క్రిందకువస్తారు, ఇలా పదిసార్లు చేస్తాడు మెట్లుఎక్కి, దిగీ అలసిపోయిన గూండాలు నీరసంగా కూలబడిపోతారు. ఇంకొకడివి కాలితో తంతాడు అమరేంద్ర వాడు పల్టీలుకొడుతూవెళ్ళి అక్కడేవున్న ఖాళీ డబ్బాలు, పీపాలమీద పడతాడు. అవన్నీ దొర్లి వాడిమీద పడతాయి. మరొక ఇద్దరు కరాటే పోజులో అమరేంద్రను సమీపిస్తారు. ఉపాయంగా అమరేంద్ర చేతులుఎత్తి దణ్ణంపెడుతూ 'వద్దు' అన్నట్లు చూస్తాడు. గుండాలు ఆనందంతో చేతులు దించి వెకిలిగా నవ్వుతారు అదే సమయంలో బలంగా ఆ ఇద్దరి పొట్టల్లో గుద్దుతాడు అమరేంద్ర ఊహించని దెబ్బకు అదిరిపోయి అంతదూరంలో పడిపోయి ఇంక లేవరు పాపం. వాళ్ళు మరొకడు వెనుకనుంచివచ్చి కర్ర ఎత్తబోతు డగా ఎలా గమనించాడోకాని వెనక్కు తిరక్కుండానే ఎడం కాలు వెనక్కుమడిచి గట్టిగా తన్నాడు. దాంతో వాడిపనీ అవుటయిపోయింది అతర్వాత మరొకడు వస్తాడు అమరేంద్రవైపు

ఆ గుండా సిగరెట్ తాగుతాడని గతంలో గమనించిన అమరేంద్ర 'జస్టిమినిట్...' అని అతన్ని ఆగమని జేబులోంచి ఒక బీడీతీసి నోట్లో పెట్టుకుని 'మ్యాచ్ ప్లీజ్...' అన్నాడు. పాపం ఆ గుండా అగ్గిపెట్టె ఇస్తాడు బీడీ అంటించుకున్నట్టునటించి వెలిగించిన అగ్గిపుల్లతో ఆ గుండా ముక్కు అంటించేస్తాడు అమరేంద్ర వాడు బాబోయ్ అంటూ వెళ్ళిపోతాడు

అవన్నీ గుర్తొచ్చిన సిమి 'వెండితెర వీరుడి' వీరత్వానికి ముచ్చటపడుతూ ఒక సిగరెట్ వెలిగించి ఇంటిముఖం పట్టాడు బహుశా అమరేంద్ర

కున్న బలం తెలివితేటలు ఈ లోకంలో ఇంకెవ్వరికీ వుండవు అందుకే ఎందరువచ్చినా ఒంటరిగానే చిత్తుచెయ్యగల్గుతున్నాడు ..' అనుకున్నాడు

సందు మలుపు తిరిగాడు. మరొకమలుపు తిరిగితేచాలు తనరూము వచ్చేస్తుంది. కరెంటు పొదుపుచెయ్యాలని మున్సిపాలిటీవాళ్ళే అలా చేశారో లేక పాడయ్యాయో తెలీదుగానీ వీధి దీపాల్లో సగానికిపైగా వెలగటంలేదు ఆ రోడ్డు కాస్త చీకటిగావుంది పగలే పెద్దగా జనసంచారం వుండదు. ఫస్టుషో వదలిన ఈ వేళలో అప్పుడప్పుడు ఒకళ్లిద్దరు రావడం పోవడం తప్ప మరెవ్వరూ తిరగటంలేదు

అమరేంద్రలాగే రొమ్ము విరుచుకుని నడుస్తున్నాడు. సందు మలుపుదగ్గర ఒక అమ్మాయి ఎవడితోనో ఘర్షణపడుతోంది.

"నేను అలాంటిదాన్ని కాదు. నన్ను వదులు."
అంది ఆ అమ్మాయి

"అలాంటిదానవు కాకపోతే, నేను చేస్తాను."
అన్నాడు వాడు చూడ్డానికి గుండాలాగేవున్నాడు ఇందాకా సినిమాలో చూసిన విలన్ అనుచరుడు గుర్తొచ్చాడు.

"ఛీ ...నీకు చెల్లాయిలులేరూ ?" అంది ఆ అమ్మాయి చెయ్యివిడిపించుకుందుకు ప్రయత్నిస్తూ

"ఉన్నారు నాకు చెల్లాయిలతో ఏంపని? నీలాంటిదేకావాలి..." అన్నాడు వాడు ఆమెను మరింత గట్టిగా పట్టుకుంటూ

అమరేంద్ర గుర్తొచ్చిన నిమిచూస్తూ వుండలేకపోయేడు

"ఒరేయ్...ఆమెను వదులు..." అన్నాడు దర్జాగా.

"పోరా బే...నువ్వు ఎవరు? అనవసరంగా జోక్యం చేసుకోకు..." అన్నాడు

"ధార్మినార్ సంగయ్య" చిత్రంలో ఇలాంటి సన్నివేశంలో రౌడీతో అమరేంద్ర అంటాడు

"కళ్ళు మూసుకుపోయిన కామాంధుడవైన నీ కంటికి చెల్లెలుకూడా చెల్లెలులాగ కన్పించకపోవచ్చు. కాని ఈ పవిత్ర భారతదేశంలో ఆడవాళ్ళందరూ నా చెల్లాయిలే తల్లులే. ఒక్క హీరోయిన్‌తప్ప మర్యాదగా ఆమెను విడిచిపెట్టి ఆమె పాదాలకు మొక్కు. లేదా నీ రక్తం కళ్ళ చూస్తాను. బ్రతుకుమీద ఏమాత్రం ఆశవున్నా నేను చెప్పినటు చెయ్యి..."

అదే గుర్తు వచ్చింది నిమికి

అందుకే అదే డైలాగు కొట్టాడు ఆ రౌడీతో

కంగారులో అమరేంద్ర అన్నట్లు 'ఒక్క హీరోయిన్ తప్ప...' అని అనలేదు, తన హీరోయిన్ ఎవరో తెలియదు కనుక.

కిసుక్కున నవ్వాడు రౌడీ.

"పెళ్ళయ్యిందా?" అడిగేడు అలానవ్వుతూనే

"లేదు" అన్నాడు నిమి అలా ఎందుకు అడిగాడా అనుకుంటూ.

"చేసుకోవన్న మాట..."

"చేసుకుంటాను..."

"ఎలా చేసుకుంటావు? అందరూ నీకు చెల్లాయిలు, తల్లులే అయితే పెళ్ళాడ్డానికి ఎవరు దొరుకుతారు?" మళ్ళీ నవ్వాడు.

కోపం వచ్చింది నిమికి.

"అనవసరంగా వాగకు. బాగుండదు. ఆమెను వదులు..." అన్నాడు.

ఆమెను వదిలిన ఆ రౌడీ నిమి చెయ్యి పట్టుకున్నాడు. బలంగా మెలి తిప్పాడు. ప్రాణం



## పేరు

"మన సినిమాకు ఏదైనా మంచి పేరు చెప్పవోయ్!" అడిగాడు దర్శకుడు దామోదరం

"అడిగితే చంపేస్తా..." అన్నాడు మిత్రుడు ఆనందం.

"అదేమిటోయ్!" అన్నాడు ఆశ్చర్యంగా దామోదరం

"అది సినిమా పేరండి..." చెప్పాడు ఆనందం.

—పి. రమేష్ (హైద్రాబాద్)

పోతున్నట్లు అన్పించింది. రెండో చేత్తో వాడి పొట్టలో గుద్దాడు. వాడేం చలించలేదు అంతసేపూ ఎక్కడ వున్నాడో కానీ ఇంకొకడు, ఆ రౌడీ వెధవ ఫ్రెండు కాబోలు వాడూవచ్చాడు.

ఇద్దరూ కల్సి నిమిని పాపం చితక బాదేశారు.

భుజాలమీద అరిచేతుల్తో చరిచారు ముక్కుమీద గుద్దేరు కాళ్ళమీద కొట్టేరు కడుపులో బాదేరు వీపుమీద పొడిచేరు.

పాపం, నిమికి కళ్ళు బైర్లుగమ్మాయి. దవడ వాచిపోయింది. కీళ్లు విరిగిపోయేయి. తల దిమ్మెక్కింది. పళ్లు రాలిపోయాయి.

తను వాళ్ళిద్దర్నీ ఉతికి పారెయ్యగలననుకున్నాడు కానీ ఏమీ చెయ్యలేకపోయాడు. దెబ్బ తర్వాత దెబ్బ విశ్రాంతి లేకుండా తగలడంతో అవుటయిపోయాడు.

నీరసంగా రోడ్డుమీద కూలిపోయేడు ఇంతలో మెరుపులా ఆలోచన.

జేబులోంచి సిగరట్ తీసి 'మాచెస్‌ప్లీజ్...' అన్నాడు.

రౌడీల్లో ఒకడు అగ్గిపెట్టె తీసి స్వయంగా పుల్లగీచి అతని సిగరట్ అంటిస్తున్నట్లే నటించి ముక్కుమీద పెట్టాడు కాలుతున్న పుల్లని.

"బాబోయ్..." అంటూ విరుచుకు పడిపోయేడు 'నిమి' ఒక రౌడీ అన్నాడు.

"ఈ ఎదవ అడ్డువచ్చి కథ పాడుచేశాడు. వీడ్ని మనం కొడుతున్నపుడు ఆ పిల్ల ఎటో జారుకుంది"

నిమిని అలాగే వదిలేసి ఆ ఇద్దరూ చీకట్లో కలిసిపోయారు.

కిటుకు —రాగతిపండరి



చర్చ-మంత్రాలు వున్నాయా లేదా?

# పాములు పగబట్టవు!

నా చిన్నతనంలో మా తాతగారు పాము మంత్రం వేసేవారు. ఆ మంత్రం వల్ల ఆయన మంత్రించిన మిరియాలు కలిపిన ఇసుక చల్లుకున్నందువల్ల పాములు దగ్గరకి రావనే నమ్మకంతో కొంతమంది ఆ మంత్రించిన 'మిరియాలు కలిపిన ఇసుకను' తీసుకునే వాళ్ళని చూసి తెలిసీ తెలియని రోజుల్లో మంత్రాలవల్ల పాములు కాటువేయవనే భ్రమలో వుండేవాడిని.

ఒకవేళ కాటు వేసినా మంత్రాలవల్లే మనిషి బతుకుతాడని కూడా నమ్మేవాడిని. ఆధునిక వైద్య విధానం ద్వారానో, ఆయుర్వేదంద్వారానో పాము కాటు ద్వారా మనిషికి ఎక్కుతున్న విషాన్ని విరగ్గొట్టవచ్చని తెలుసుకున్నాను. మా మేనమామ భార్య పాము కాటుకే మరణించినందువల్ల పాములు నిజంగానే పగబడతాయని ఒకప్పుడనుకున్నా పాములు పగబడతాయి. తనకున్న జ్ఞాపకశక్తితో మనిషిని చంపుతాయంటే నాకు నమ్మకంలేదు.

అందుకు ఉదాహరణంగా మా ఇంట్లోనే ఓ సంఘటన జరిగింది. సుమారు పన్నెండేళ్ళ క్రితం ఓ రాత్రి మా ఇంటికి నాగుపాము వచ్చింది. మా అమ్మ భయంతో కాలువకి గుడ్డ అడ్డం పెట్టి రాత్రంతా భయంతో గడిపింది. తెల్లవారిన తర్వాత ఆ కాలువలో కర్రతో దాన్ని భయపెట్టి అది పారిపోయేలా చేయటం జరిగింది. ఆ సమయంలో నేను కుర్చీలో కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాను. ఆ పాము మా మధ్యనుండే వెళ్ళింది. అయితే నిజానికి ఆ పాము మమ్మల్ని గుర్తు పెట్టుకుని, పగబట్టి కాటువేయాల్సినమాట— ఇన్నేళ్ళుగా ఎదురు చూసినా అలాంటిదేమి జరుగలేదు. అందువల్ల నాకు తెలిసినదేమిటంటే పాములు పగబట్టవనే నిజం.

కుక్క, పిల్లి, సింహం, ఎలుక, ఏనుగు, పశువులు పక్షులు ఇవన్ని మనుషులవల్ల తమకు హాని జరుగుతుందేమోననే భయం- అనుమానం కలిగినపుడు మనుషులను భయపెట్టడం, కరవటం చంపివేయటం చేస్తుంటాయి. అలాగే మనిషి కూడా వాటి నుంచి తప్పించుకుంటూ ఎదురుదాడిచేసి చంపటానికో, అవి పారిపోవటానికో ప్రయత్నిస్తుంటాడు. ఎలుక-పిల్లి, పిల్లి–కుక్క, సింహం-ఏనుగు ఇవి ఒకచోట జీవిస్తున్నాయి. ఒకదాన్ని చూసి వేరొకటి కొట్లాడుతుంటాయి. అలాగే పాము కూడా! పశువులకి మనిషికంటే ఎక్కువ జ్ఞానంలేదు అది పగబట్టదు.

అజ్ఞానంలో చిన్నతనంలో పాములంటే భయమున్నా, పెరిగిన విజ్ఞానంవల్ల నేను తెలుసుకున్న శాస్త్రీయ పరిజ్ఞానంవల్ల పాములు పగబట్టవని తెలుసుకున్నాను. దేవుడంటే భక్తి, దయ్యమంటే భయం కల కొందరి బలహీన మనస్తత్వాలపై సినిమావాళ్ళు నవలా రచయితలు పాము భయాన్ని సొమ్ము చేసుకుంటారు.

హేతువాదంతో ఆలోచించి, అనవసరమైన భయాలను దూరం చేసుకుని, ధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని, తనమీద తనకుండే విశ్వాసాన్ని పెంచుకుంటేనే మనిషి అద్భుతమైన విజయాలు సాధించగలడు

—కె. రఘుపతి *

---

లేవలేని నిమి అలా రోడ్డుపక్కన లైటు స్తంభానికి ఆనుకుని సిగరెట్ కాల్చుకున్నాడు. తన దగ్గరేవున్న అగ్గిపెట్టెతో.

ఒకటి అనిపించింది.

"పోన్లే...నేను తన్నులు తిన్నా ఆ పిల్ల తప్పించుకుందుకు సహాయపడ్డాను. ఆమె జీవితం నాశనం కాలేదు అదే చాలు..."

ఓపిక తెచ్చుకుని కుంటు కుంటూ రూముకు నడవసాగేడు.

నిజానికి తనది అమరేంద్ర కన్నా మంచి పెర్సనాలిటీ అమరేంద్ర లాగ పదిహేను మందిని కాకపోయినా కనీసం ఇద్దర్ని అయినా ఎందుకు తన్నలేకపోయాడు? తనలోని లోపం ఏమిటి? అమరేంద్ర అంతబలంగా ఎలా కొట్టగల్గుతున్నాడు?

జవాబు దొరకలేదు. పాపం!

అది అమరేంద్రకే సాధ్యం అందుకే ఆయన అంతగొప్ప హీరో కాగలిగేడు తను వెయ్యి జన్మలు ఎత్తినా ఆయనకున్న బలంరాదు అవును. ఈ ఆలోచన రాగానే అమరేంద్ర మీద అతనికి వున్న అభిమానం మరింత పెరిగింది.

కాళ్లీడ్చుకుంటూ, వెండితెర వీరుడిని తల్చుకుంటూ రూము చేరాడు మన వీరుడు *